క్లుప్తంగా

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలి



శాయంపేట : డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు విద్యార్థులు ముందుకురావాలని హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్ అన్నారు. బుధవారం మండలంలోని కాట్రపల్లిలో సీఎస్ఐ బీజేఎం ఉన్నత పాఠశాలలో ప్రహరీ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపాల్ అనిల్‌కుమార్ అధ్యక్షతన డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడారు. డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చూపే మార్గంలో నడవాలని సూచించారు. విద్యార్థులు మత్తు పదార్థల జోలికి వెళ్లొద్దని, వాటితో జీవితం నాశనం అవుతుందన్నారు. అనంతరం డ్రగ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజునాయక్, రాజన్న, విజయ్, సత్యం, ప్రవళిక, శైలజ, మౌన్య, ఉమ, శృతి, జెస్విన్, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఐ మహాసభలకు తరలిరావాలి



కమలాపూర్ : ఈనెల 20,21,22వ తేదీల్లో హైదరాబాద్‌లోని గాజుల రామారంలో నిర్వహించే సీపీఐ రాష్ట్ర నాల్గో మహాసభలకు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆదరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన సీపీఐ రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. భూమి లేని లక్షలాది మంది నిరుపేదలకు భూమి పంచిన చరిత్ర సీపీఐదన్నారు. పార్టీ ఆవిర్భవించి వందేళ్ల పూర్తి అవుతున్న సందర్భంగా మహాసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రైతాంగానికి, కార్మికులు, కర్షకుల నిత్య సమస్యలపై పోరాడే సీపీఐ పార్టీ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందే వరకు ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు. సీపీఐ రాష్ట్ర మహాసభలకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. మండల కార్యదర్శి ఓదెలు, జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజుగౌడ్, నాయకులు రాంమూర్తి, లచ్చయ్య, ఇందిర, లక్ష్మి పాల్గొన్నారు.

మహాగర్జనను జయప్రదం చేయాలి

దామెర : పింఛన్‌దారుల మహా గర్జనను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గోవిందు రవికుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని ఊరుగొండలో బుధవారం పింఛన్‌దారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగా ఈ నెల 13న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాగర్జన జయప్రదం చేయాలని కోరారు. గురువారం హనుమకొండలోని ఎంటీఆర్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి పింఛన్‌దారులు హాజరుకావాలని కోరారు.

ఆలయాల దర్వాజ ప్రతిష్ఠాపన

ఆత్మకూరు : మండల కేంద్రంలోని కంఠమహేశ్వర, రేణుక ఎల్లమ్మ దేవాలయాల దర్వాజా ప్రతిష్ఠాపన మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. వేద పండితులు మంత్రోచ్ఛరణల నడుమ ప్రతిష్ఠించారు. గౌడ సంఘం అధ్యక్షుడు కొమురయ్యగౌడ్, ప్రభాకర్, రమేశ్, పైడి, మహేందర్ పాల్గొన్నారు.

ఎన్‌సీసీ సర్టిఫికెట్ల పంపిణీ



ఆత్మకూరు : మండలంలోని గుడెప్పాడ్‌లో గల ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు బుధవారం ప్రిన్సిపాల్ అనిత ఎన్‌సీసీ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఎన్‌సీసీ కేర్ టేకర్ సుహాసిని, చంద్రకళ, కవిత, రాణి, చేతన్ తదితరులు పాల్గొన్నారు.

గద్దర్‌కు ఘన నివాళి

ఎల్కతుర్తి : ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతిని భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో నిర్వహించారు. అమరవీరుల స్థూపం వద్ద గద్దర్ చిత్రపటానికి ప్రజా సంఘాల నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో తన ఆటాపాటలతో అందరిని ఏకం చేసిన గొప్ప కళాకారుడు గద్దర్ అని కొనియాడారు. నాయకులు ప్రకాశ్, రాజు, సారయ్య, వెంకటస్వామి, భిక్షపతి, తిరుపతి, సురేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

హైవేను కమ్మేస్తున్న ముళ్లపొదలు

- ప్రమాదకరంగా ప్రయాణం
- వాహనదారుల ఇబ్బందులు
- పట్టించుకోని ఎన్‌హెచ్ అధికారులు



హైవే పైకి వచ్చిన ముళ్లపొదలు

ఆత్మకూరు : మండల పరిధిలో జాతీయ రహదారి 163పై ముల్లపొదలు పెరిగి రోడ్డుపైకి రావడంతో వాహనదారులు గాయాలపాలవుతున్నారు. గుడెప్పాడ్ నుంచి ఆత్మకూరు మండల కేంద్రం మార్గంలో అనేక చోట్ల ఇదే పరిస్థితి నెలకొనడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హైవే మార్గంలో ముళ్లపొదలు పెరిగి హైవే రోడ్డుపై గల తెల్లగీత దాటి వచ్చినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని వాహనదారులు ఆగ్రహిస్తున్నారు. ఓవర్‌టేక్ చేసే క్రమంలో వాహనాలు అదుపుతప్పుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ద్విచక్రవాహనదారులు భారీ వాహనాలు వస్తే ముళ్లపొదల కారణంగా ఇబ్బందులు తప్పడం లేదని వాపోతున్నారు. హైవే అథారిటీ అధికారులు క్షేత్రస్థాయిలో రోడ్లను పరిశీలించి వాహనదారుల ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు. అలాగే రాత్రి సమయంలో హైవే పక్క నుంచి వెళితే ముళ్లపొదలతో గాయపడుతున్నామని, కొన్ని సందర్భాల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని అంటున్నారు. నిత్యం ఈమార్గంలో వందలాది వాహనాలు రవాణా కొనసాగిస్తాయని ముళ్లపొదలు తొలగించాలని కోరుతున్నారు.

నట్టల నివారణ మందు పంపిణీ చేయాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆత్మకూరు : గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ చేసి, రెండో విడత గొర్రెల పంపిణీలో భాగంగా రెండు లక్షల నగదు బదిలీ అమలు చేయాలని గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆత్మకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గొర్రెల కాపర్లకు కమ్యూనిటీహాల్ మంజూరు చేయాలని, కాపరుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డిలో జరిగిన బీసీ డిక్లరేషన్‌లో గొల్ల, కురుమలకు గొర్ల పంపిణీ అమలు చేస్తామని ప్రకటించి మ్యానిఫెస్టోలో పెట్టిందని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత గొర్రెల పంపిణీ కోసం చెల్లించిన డీడీలను వెనక్కి పంపించిందని, వెంటనే ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించని పక్షంలో ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మిర్యాల కుమార్, నాయకులు రమేశ్, లింగయ్య, రవి, రవి, ఓదెలు, నర్సయ్య పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత



మనస్వినికి ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్ అందజేస్తున్న మహేష్ స్నేహితులు

కమలాపూర్ : స్నేహితుడు అనారోగ్యంతో మృతిచెందడంతో తల్లడిల్లారు.. ఎలాగైనా అతడి కుటుంబానికి బాసటగా నిలవాలని భావించారు. ఏకంగా రూ.2.32 లక్షలను జమచేసి స్నేహితుడి కుతురి పేరిట పోస్టాఫీస్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి స్నేహమనే మాటకు విలువ పెంచారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఉప్పల్‌కు చెందిన పేరాల మహేష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న 1994–95లో మహేష్‌తో పదో తరగతి చదువుకున్న స్నేహితులు బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం స్నేహితుల నుంచి సేకరించిన రూ.2.32 లక్షలను మహేష్ కూతురు మనస్విని పేరిట పోస్ట్ ఆఫీస్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి దానికి సంబంధించిన బాండును బాధిత కుటుంబీకులకు అందజేశారు. బాధిత కుటుంబానికి ఎల్లప్పుడు అందుబాటులో అందుబాటులో ఉంటూ ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉడ్నాల కోటేశ్వర్, ప్రతాప్, రామకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సాగు పద్ధతిపై వ్యవసాయ విద్యార్థినుల అవగాహన



మ్యాప్ ద్వారా గ్రామ స్థితిగతులను వివరిస్తున్న వ్యవసాయ కళాశాల విద్యార్థినులు

కమలాపూర్ : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం, వ్యవసాయ కళాశాల వరంగల్ విద్యార్థినులు గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని గూడూరు రైతు వేదికలో బుధవారం పార్టిసిపేటరీ రూరల్ అప్రైసల్ (పీఆర్ఏ) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విద్యార్థినులు గ్రామ వనరులు, జనాభా, వ్యవసాయ పద్ధతులు, సాగుచేసే పంటలకు సంబంధించి గ్రామ మ్యాప్ రూపొందించి గ్రామ స్థితిగతులను రైతులు, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు సాంబయ్య, భద్రయ్య, వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, ఏఈఓ ప్రశాంత్, కళాశాల ప్రొఫెసర్ గోపిక, ఆర్‌కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ విశ్వతేజ, వ్యవసాయ కళాశాల విద్యార్థినులు చందన, ఇందు, మేఘన, నాగలక్ష్మి, లక్ష్మి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమానికి ఊపిరి పోసిన జయశంకర్



పరకాల : మున్సిపల్ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కమిషనర్ సుష్మ, ఉద్యోగులు



ఆత్మకూరు : జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



కమలాపూర్ : జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ బాబు, తదితరులు

పరకాల : తెలంగాణ సిద్ధాత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పట్టణంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పలు విద్యాసంస్థల్లో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కమిషనర్ సుష్మతో పాటు ఉద్యోగులు, ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపాల్ సంతోశ్‌కుమార్, అధ్యాపకులు, బిట్స్‌లో ప్రిన్సిపాల్ యుగేందర్ నివాళులర్పించారు.

శాయంపేట : తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడు మారేపల్లి రాజేందర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆచార్య జయశంకర్ చేసిన కృషి మరవలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, మార్కండేయ, శాంత, కట్టయ్య, శంకర్, రమేశ్, వీరన్న, రవి పాల్గొన్నారు.

కమలాపూర్ : మండలంలోని అన్ని గ్రామాల్లో, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ గుండె బాబు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీఓ చేతన్‌కుమార్‌రెడ్డి, ఏపీఓ రమేశ్, ఎంపీడీఓ కార్యాలయ, ఉపాధి హామీ సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండలంలోని అక్కంపేటలో బుధవారం తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ నాయకులు సాంబయ్య, మాజీ ఎంపీపీ మల్లికార్జున్, మాజీ సర్పంచ్ విజయ అంశాల్, కష్టం రాజు, బీజేవైఎం నాయకులు రవ్వ శివప్రసాద్, సురేష్ తదితరులు వేర్వేరుగా జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



కమలాపూర్ : సమ్మె నోటీసు అందజేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

కమలాపూర్ : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు గడ్డం లలిత, ప్రధాన కార్యదర్శి ధర్మల రాంమూర్తి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కమలాపూర్ ఎంఈఓ కార్యాలయంలో మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికులతో కలిసి సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 6,7వ తేదీల్లో జిల్లా కేంద్రాల్లో నిరాహార దీక్షలు చేపడుతున్నామని ప్రకటించారు. సెప్టెంబర్ 1 నుంచి నిరవధిక సమ్మె చేపడుతామని హెచ్చరించారు. యూనియన్ నాయకులు ఇందిర, లక్ష్మి, సీపీఐ మండల కార్యదర్శి ఓదెలు, లచ్చయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఎల్కతుర్తి : మండల కేంద్రంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన కందుకూరి వీరభద్రం అనే వికలాంగుడు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్, వైస్ ప్రిన్సిపాల్ అనిత బాధిత కుటుంబానికి రూ.12వేలు ఆర్థికసాయం అందించారు. మృతుడి కూతుర్ల చదువు ఖర్చులు సైతం తామే భరిస్తామని పేర్కొన్నారు. వారి వెంట సమాఖ్య సంఘం వీఓఏ అమీనా తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డు నిర్మించి కష్టాలు తీర్చండి

- హమాలీల వినతిపత్రం



మార్కెట్ అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న హమాలీ సంఘం నాయకులు

పరకాల : వ్యవసాయ మార్కెట్ ఆవరణలోని 5వేల మెట్రిక్ టన్నుల గోదాం చుట్టూ సీసీ రోడ్డు లేకపోవడంతో వర్షకాలంలో లారీలు బురదలో దిగబడి ఇబ్బందులు పడుతున్నామని హమాలీలు ఆందోళన వ్యక్తం చేశారు. దిగబడిన లారీల నుంచి గోదాంలకు బియ్యం బస్తాలు మోయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, సీసీరోడ్డు పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు పరకాల మార్కెట్ సూపర్‌వైజర్ వేణుగోపాల్‌కు ఏఐటీయూసీ అనుబంధ హమాలీ సంఘం నాయకులు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఏఐటీయూసీ పరకాల డివిజన్ అధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి శంకర్, నాయకులు ఐలయ్య, శంకర్, రాజయ్య, రాజు, భద్రయ్య, శ్రీపతి, రాజయ్య, పోషయ్య పాల్గొన్నారు.

గుట్కా ప్యాకెట్లు విక్రయిస్తే కేసులు

- ఎస్సై పరమేశ్



శాయంపేట : గుట్కా, పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే కేసులు తప్పవని ఎస్సై జక్కుల పరమేశ్ హెచ్చరించారు. మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో గుట్కా ప్యాకెట్లు విక్రయిస్తున్న కిరాణం యజమానిపై కేసు నమోదు చేసినట్లు బుధవారం పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో పెట్రోలింగ్ చేస్తుండగా గ్రామంలోని జై హనుమాన్ కిరాణంలో దూలం జయపాల్ పొగాకు ఉత్పత్తులు, గుట్కా ప్యాకెట్లు విక్రయిస్తున్నట్లు సమాచారం వచ్చిందన్నారు. దీంతో కిరాణంలో తనిఖీ చేయగా రూ.6,513 విలువచేసే పొగాకు, గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని దూలం జయపాల్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి



వేలేరు : సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై సురేష్



ఎల్కతుర్తి : విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై సాయిబాబు

వేలేరు : సైబర్ నేరాల నియంత్రణపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్సై సురేష్ అన్నారు. బుధవారం మండలంలోని గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్లు వస్తే స్పందించకూడదని అన్నారు. అపరిచితులు ఫోన్ చేసి బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు, ఇతర వివరాలు అడిగితే స్పందించొద్దన్నారు. సైబర్ నేరాలపై విద్యార్థులు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. సైబర్ నేరాలు, సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమ్స్, లోన్ యాప్స్ వలన కలిగే అనర్థాలను వివరించారు. పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ఎల్కతుర్తి : విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై సాయిబాబు అన్నారు. డ్రగ్స్ వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా బుధవారం భీమదేవరపల్లి మండలం ముల్కనూరులోని ఏకేవీఆర్ జూనియర్ కళాశాలలో అవగాహన కల్పించారు. గంజాయి, డ్రగ్స్ వల్ల వచ్చే నష్టాలపై వివరించారు.

తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం



శాయంపేట : మాట్లాడుతున్న డాక్టర్ అభిరామిరెడ్డి



దామెర : మాట్లాడుతున్న మెడికల్ ఆఫీసర్ మహేంద్రకుమార్

- డాక్టర్ అభిరామిరెడ్డి

శాయంపేట : తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రభుత్వ వైద్యాధికారి అభిరామిరెడ్డి అన్నారు. పెద్దకోడెపాక గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించాలని అన్నారు. తల్లిపాలకు మించిన పౌష్టికాహారం మరొకటి లేదన్నారు. బిడ్డ పుట్టినప్పటి నుంచి 6 నెలల వరకు తల్లిపాలే పట్టించాలని అన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతపై బాలింతలకు, గర్భిణులకు అంగన్‌వాడీ టీచర్లు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సాంబలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు సృజన, అరుణ, విజయకుమారి, ఆశ వర్కర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

దామెర : పసిపాపకు ముర్రుపాలు అమృతమని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహేంద్రకుమార్ అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముర్రుపాలతో రోగనిరోధక శక్తి పెంపొందుతుందన్నారు. పంచాయతీ కార్యదర్శి మనోహర్, సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి, అంగన్‌వాడీ సిబ్బంది కోమల, రజిత, రమ, వనజ, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

శాంతిమార్గంలో పయనించాలి

- అటవీశాఖ విశ్రాంత ఉద్యోగి పురుషోత్తం



మాట్లాడుతున్న పురుషోత్తం

ధర్మసాగర్ : విద్యార్థులంతా శాంతిమార్గం వైపు పయనించి ఎంచుకున్న లక్ష్యాన్ని ఛేదించాలని అటవీశాఖ విశ్రాంత ఉద్యోగి పురుషోత్తం సూచించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక మండల వార్షిక సభ బుధవా రం ప్రధానోపాధ్యాయుడు ధర్మ ప్రకాశ్ అధ్యక్షతన జరిగింది. ప్రపంచ శాంతి కోసం సైన్స్ అనే అంశాలపై నిర్వహించిన ఈ సదస్సులో విద్యార్థులు కవితలు, ఉపన్యాసాల ద్వారా పలు సూచనలు, అభిప్రాయాలను తెలిపారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ.. హిరోషిమా, నాగసాకిలపై దాడులు ప్రపంచ మానవ చరిత్రలో అత్యంత విషాధకరమైన సంఘటనలు అని తెలిపారు. ఈ దాడుల వలన వేలాది మంది మానవులు మృతిచెందడం బాధాకరమన్నారు. అభివృద్ధికి, సంక్షేమానికి కావాల్సింది అన్న వస్త్రాలు కానీ అన్వాయుధాలు కావన్నారు. శాస్త్ర సాంకేతిక ఫలాలు మానవ ప్రగతికి తోడ్పడాలి కానీ వినాశనానికి కాదన్నారు. ఉపాధ్యాయురాలు కవితాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలి



ఐనవోలు : ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు



దామెర : ఊరుగొండలో.

- బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు రవికుమార్

ఐనవోలు : ప్రభుత్వ అవినీతి, వైఫల్యాలను ప్రజలకు తెలుపాలని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ కార్యకర్తలకు సూచించారు. మండల కేంద్రలో 170వ బూత్ అధ్యక్షుడు పులి సాగర్‌గౌడ్ ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఇంటింటికి బీజేపీ–ప్రతీ ఇంటికి బూత్ అధ్యక్షుడు అనే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు ప్రణయ్, మండల ప్రభారి రంజిత్ కుమార్, జిల్లా నాయకులు కోటేశ్వర్, మహేష్, రవీందర్‌రెడ్డి, నర్సయ్య, రాజేశ్, రాజు పాల్గొన్నారు.

దామెర : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను ఆశీర్వదించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెసరు విజయ్‌చందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఊరుగొండలో బుధవారం మహా సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరాంరెడ్డి, మండల అధ్యక్షుడు రాజ్‌కుమార్, నాయకులు మధుకర్, మనోజ్‌రెడ్డి, సమ్మిరెడ్డి, పరుశరామ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపునకు కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ కోరారు. బుధవారం భీమదేవరపల్లి మండలం కొత్తకొండలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కరపత్రాలు ఆవిష్కరించారు.

మైసమ్మకు కాంగ్రెస్ నాయకుల పూజలు

ఆత్మకూరు : మండల కేంద్రంలోని పెద్దచెరువు వద్ద మైసమ్మ తల్లికి పీఏసీఎస్ మాజీ చైర్మన్ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు బుధవారం పూజలు చేసి మొక్కులు చెల్లించారు. రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు సుఖసంతోషాలతో ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వంపై మైసమ్మ అనుగ్రహం ఉండాలని కోరారు.